# వైదేహి

రచన:
ఎస్. కమలకుమారి

ఉదయం తొమ్మిదిన్నర. సూర్యం హడావిడిగ బట్టలు వేసుకుని వాచీ చేతికి బిగించి అద్దంలో మరోక సారి తనని తాను పరీక్షగా చూసుకొని, తలుపుకి తాళం వేసి సైకి లెక్కాడు.

సరిగా స్కూళ్ళకి పిల్లలు, కాలేజీకీ, విద్యార్థి, విద్యార్థినులు, Office workers వెళ్ళే సమయం రోడ్డు బాగా రద్దీగా ఉంది. ఇవేవీ గమనించే స్తితిలో లేదు సూర్యం. ఆఫీసులో మేనేజరు చేతి మాటపడాలి అన్న ఆతృతతో సూటిగా వెళ్ళిపోతున్నాడు.

♦ ♦ ♦

సూర్యం తండ్రి గుంటూరు హెడ్‌మాష్టరీ చేసి రిటైరయ్యాడు. పిత్రార్జితం పదెకరాల పొలంతో, లక్ష్మీదేవిలా కళకళ లాడే భార్యతో, నిశ్చింతగా ఉంటున్నాడు. తన కొడుకు సూర్యం చాలా తెలివయినవాడు. బుద్ధిమంతుడు. B.A. పాసయి ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూన్నాడు. చక్కని పాటగాడు, ఆటగాడుకూడా. అప్పుడప్పుడు రేడియో ప్రోగ్రాం లిస్తుంటాడు. 'ఇక వాడినొక ఇంటివాడిని చేస్తే నా బాధ్యత తీరిపోతుంది' అంటాడు రామనాథం.

♦ ♦ ♦ ♦

గుంటూరుకి సమీప గ్రామంలో ఉంటోంది క్రిష్ణవేణి. ఒక్క బిడ్డ పుట్టి ఏడాది తిరగకుండానే పరమాత్మునితో లీనమయ్యాడామె భర్త గుర్నాథం. అత్తవారు బాగా ఉన్నవారైనా, నెలకింత భరణ మిస్తాం నువ్వా నీ పిల్లా వేరే ఉండండి అన్నారు.

ఏ నాటికైనా తన కుమార్తె పెద్దదయి తన మంచి చెడ్డలు చూస్తుందన్న ఆశతో జీవితం వెళ్ళదీస్తోంది క్రిష్ణవేణి.

అలాగే వైదేహీ తల్లి ఆశల కనుగుణ్యంగా నడుస్తూ ఎంతో శ్రమపడి చదివి చక్కని మార్కులతో P.U.C' పాసయ్యింది. టైపు పరీక్షలు రెండూ కట్టి పాసయ్యింది. తరువాత ఒక కంపెనీలో Typist గా జాయినయ్యింది.

మొదట తల్లి [illegible] ఊరిలో ఉద్యోగం అంటె ఒప్పుకో లేదు.

'వైదేహీ!' ఒక్కర్తెవూ అంత దూరంలో ఎలా ఉంటావు తల్లీ! ఒద్దు. ఆ పాడు ఉద్యోగం మానేసేయి.'

'ఏమిటమ్మా నీ పిచ్చిగాని, అంత పెద్ద పట్టణంలో నేనొంటరిదాన్నెలా అయ్యాను. అదీ గాక నేనుండేది వనజ ఇంట్లో. ఉద్యోగాలు దొరకడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో, వచ్చిన ఉద్యోగం వదలు కుంటారా?'

క్రిష్ణవేణి మారు మాట్లాడకుండా వంట గదిలోకి వెళ్ళింది.

వైదేహీ తల్లి అమాయకత్వానికి సన్నగా నవ్వుకుంది.

♦ ♦ ♦

మరుసటి రోజు తనకు కావలిసిన సామాన్లన్నీ సర్దేసుకుని, తల్లి పాదాలకు నమస్కరించింది.

'దీవించమ్మా!'

వైదేహీ! క్రిష్ణవేణి భోరుమంది, 'అమ్మా! ఈ కాలంలో ఆడవాళ్ళు ఉద్యోగం చెయ్యటమంటె వేళాకోళం కాదు. అడుగడుగునా ఆపదలే. అమాయకుల్ని మోసగించడం మగవాళ్ళకు సరదా! ఎలా నెగ్గుకొస్తావో!'

'నేనేం అమాయకురాలిని కాను గా? అయినా నువ్వు ఆలా బాధ పడుతుంటె నాకేలాగో! ఉంటుంది. నవ్వుతు సంపాలి! ఏదీ! నవ్వు! ఆ... అదీ...అలా!' అంటూ కిలకిలా నవ్వింది.

* * *

Train స్టేషనులో ఆగగానే వైదేహీ ప్లాట్ ఫారం అంతా చూసింది. వనజజాడ లేదు. చచ్చాంరా దేముడా! ఈ మహా తల్లి రాకుంటె ఏదిదారి అని అనుకుంటూ ఉండగానే వనజ వచ్చింది.

'సారీ! లేటయ్యిందే క్షమించు' అంతలా నవ్వింది. నవ్వగానే బుగ్గమీద సొట్టపడి మరింత అందాన్నిచ్చింది.

నీకు అలవాటేగా లేటు చెయ్యటం, సారీలు చెప్పటం. ఒక్కనాడయినా సమయానికి రావడం నీకలవాటుందా చిరుకోపం ప్రదర్శించింది.

నీ అలకలు ఇంటికెళ్ళక తీరుస్తాను. పద_పద.

* * *

ఇంటికెళ్ళేసరికి వనజ అమ్మా, నాన్నా ఎదురొచ్చేరు. 'హమ్మయ్య! నువ్వొస్తావని మా వనజ ఎంత హడావిడి చేసిందో తెలుసా. ఇంక దానికి తోచదన్న బాధేలేదు. అన్నారు సీతమ్మగారు.

వనజ వైదేహికి ఒక గది చూపించి, 'చూడమ్మాయి వేరే ఇల్లు, గిల్లు అంటే' ఊర్కోనేదిలేను. జాలీగా మాతోనే ఉండాలి. అంటూ వైదేహీ ఇంకో ఇంటికై ప్రయత్నించకుండా ముందే వార్నింగ్ ఇచ్చేసింది.

రాత్రి హాయిగా నిశ్చింతగా నిద్రపోయింది వైదేహి.

*　　*　　*

తెల్ల తెల్లగా సూర్య కిరణాలు వెన్ను తడితేనే గాని లేవలేదు వైదేహి. అప్పటికే వనజ రెండుసార్లు లేపిందని తెలిసి సిగ్గుపడి పోయింది. వెంటనే లేచి కాల కృత్యాలు తీర్చుకొని, జడ వేసుకుంటూం టే!

'అమ్మా! తల్లి, ఆఫీసుకి వెళ్లాలి, ఇంకా నిద్ర తీర లేదా?' అంటూ వచ్చిన వనజ వైదేహిని చూసి అలా నిలబడి పోయింది.

ఎఱ్ఱని అంచున్న తెల్లకాటన్ శారీ, ఎఱ్ఱని టూబైటూ బ్లౌజు, ఒక చేతికి ఎఱ్ఱని మట్టి గాజులు నాలుగు, ఇంకో చేతికి నల్లబెల్టున్న స్కొరే వాచీ, మెడలో సన్నని లాకెట్ చైను, సింపిల్ గా, నాజూకుగా, తెల్లగా, సన్నగా ఉన్న వైదేహిని రెప్ప వాల్చకుండ చూస్తూ నిలుచుంది.

జడ పూర్తిచేసి ఇటుతిరిగిన వైదేహి అరే! అదేమిటి7 అలా చూస్తున్నావే? ఎవర్నే? 'నీ అందాన్ని' సన్నగా నవ్వుతూ అంది,

'ఎవడోగాని, అదృష్టవంతుడే!'

'ఊ...అమ్మాయిగారికి పెళ్లిమీద గాలి మళ్ళిందే ఏమిటి కథ.'

'షటప్! నేను నీ అందాన్ని చూసి అన్నానుకాని నాకేం పెళ్ళిమీద గాలి మళ్ళ లేదు,' బుంగమూతి పెట్టింది.

'వైదేహీ! ఆఫీసుకు వేళవటంలే! త్వరగారా'! సీతమ్మగారి కేక వినబడుతున్నా నంటే! అంటూ వెళ్ళి త్వరగా భోజనం ముగించింది

పర్సులో పెన్ను, కర్చీఫు, కొంత పైకం, తల్లికి రాసిన కవరూ. సర్టిఫికేట్లతో బయలుదేరింది.

ఇంతలో సీతమ్మగారు టిఫిన్ బాక్సు తెచ్చి ఇచ్చేరు. 'వద్దంటే! భోంచేసేనుగా, అక్కడ కాఫీ త్రాగుతా లెండి' సిగ్గపడింది వైదేహి.

'నువ్వు తాగవనిగాదుగాని, తొమ్మిది కనగా భోంచేసి సాయంత్రం 5 గంటలదాకా ఉండొద్దామ్మా? మరేం ఫరవాలేదు నేను మీ అమ్మ లాంటి దానినే అనుకో. ఊ...త్వరగా ఆఫీసుకి వేళవుతోంది.' తొందర చేసారామె

మౌనంగా పుచ్చుకొని. రిక్షాలో ఆఫీసుకి బయలు దేరింది. సరిగ్గా 10 గం॥లకి 'రావ్ కంపెనీ' ముందు రిక్షా ఆగింది. రిక్షాకి డబ్బులిచ్చి పంపేక ఆఫీసు రూములో అడుగు పెట్టింది. ఒక్కసారిగా సుమారు డజను తలలు పైకిలేచేయి.

'ఎవరామె?' అన్నట్లుగా కొన్ని జతల కళ్ళు మాట్లాడేసుకుంటున్నాయి.

ఇంతలో ప్యూను 'యాదగిరి పంచె ఎగదోసుకుంటూ వచ్చి' 'ఎవరుకావాలమ్మా' అన్నాడు.

'మే...మేనేజరుగా రున్నారా?' తడబడిపోయింది.

'ఒహో...తమరు టైపు చేస్తానికి వచ్చినారేటమ్మా! అయ్యగోరు చప్పారెండి ఇయ్యాల కొత్తమ్మాయిగారు వస్తారని! రండి, తల్లీ అంటూ మేనేజరు క్రిష్ణారావ్ రూములోకి తీసికెళ్ళాడు.

మేనేజరు క్రిష్ణారావ్ చాలా మంచివాడు. పెద్దమనిషి. కొంచెం పొట్టిగా లావుగా, బట్టలతో గంభీరంగా ఉంటాడు క్రిష్ణారావ్,

'నమస్కారం సార్'

'నమస్తే! మీరు...ఎందుకొచ్చేరన్నట్లుగా చూసేడు. అపాయింట్ మెంట్ ఆర్డరు ఇచ్చింది.

'ఓహో మీరా! మీసంగతే మరిచిపోయాను' అంటూ కాలింగ్ బెల్ నొక్కేడు. వచ్చిన యాదగిరిని చూసి రంగరాజుని పిలు అంటూ పంపేడు.

రంగరాజుని చూస్తే సదభిప్రాయం కలుగదు. నల్లగా పొడవుగా, పుష్టిగా ఉంటాడు. నవ్వితే అసహ్యంగా కనిపిస్తాయి కిళ్ళీలు నమిలిగా గారపట్టినపళ్లు. అతను ఆ సెక్షను హెడ్డు.

'మిష్టర్ రంగనాథం. ఆమె మన టైపిస్ట్, సీటు చూపించి పని చెప్పండి.'

'ఎస్ సర్! రండి అంటూ వైదేహిని ఆమె సీటు దగ్గరకి తీసికెళ్ళి చూపించాడు.

రూములో ఒక మూలగా టైపు మిషన్ చిన్న డ్రాయరు పైనుండి సీటులో కూర్చొని తలెత్తి సెక్షనంతా చూసింది.

ఒక ప్రక్కగా ఇద్దరమ్మాయిలు ముసి ముసిగా నవ్వుతున్నారు. వాళ్ళ పేర్లు రమ, ఉమ అని తరువాత తెలిసింది. వాళ్ళ వెకిలి వేషాలు, ఫేషన్లు వైదేహికి నచ్చకము భావంగా ఉండేది. అబ్బో ఆవిడకి చాలా గర్వం. అన్నీ వాళ్లుకూడా ఎక్కువ మాట్లాడేవారు కారు. తక్కువ వాళ్లు తమ పనిచేసుకు పో[illegible]

కాని ఆఫీసులో ఒక వ్యక్తి వైదేహిని ఆకర్షించేడు. ఆమె ఎదుటి సీటె అతనిది. ఎప్పుడూ తలెత్తి చూసేవాడు కాదు. మాట్లాడడంకూడా అరుదు.

ఇలా రెండు మూడ్నెల్లు గడిచాయి. క్రిష్ణవేణి వైదేహికి నెలకి రెండు మూడు ఉత్తరాలు రాసి క్షేమ సమాచారాలు తరుచుగా తెలిసికొనేది.

ఒకనాడు వైదేహి ఆఫీసుకి వెళ్ళి టైపు చేస్తూంటె 'మిస్' అని వినిపించింది.

'ఏంకావాలి' అంది తలెత్తకుండానే.

'ఒక్కసారిటు చూడండి, ఈ పేపర్లు కాస్త అర్జెంటుగా కావాలి. సాయంత్రం తప్పకుండా ఇచ్చేయండి' చిన్నగా నవ్వుతూ అన్నాడా వ్యక్తి.

మౌనంగా పేపర్లు అందుకుని టైపు చేయసాగింది, టైపు చేస్తున్నా ఆ చిరు నవ్వే ఎదురవుతుంటె, సిగ్గుపడి పోయింది.

సాయంత్రం వనజతో ఆ సంగతి చెపితె, 'ఊ . వెరీగుడ్. కథ బిగినింగ్ బాగుంది' అంది.

'ఏమిటె నీ వాగుడూ'?

'వాగుడు కాదు డియర్ నిజం...పచ్చి నిజం. ఈ వేళ చూస్తూ! రేపు నవ్వు తరువాత మనసూ అన్నీ నచ్చుతాయి.'

'ఛ, పో! పిచ్చిపిల్లా. కసురుకుంది వైదేహి.

* * *

మరునాడు ఆఫీసుకి వెళ్ళేసరికి యాదగిరివచ్చి 'అమ్మా! రేపంతా వనభోజనాల కెళ్తారంట. మీరేళ్తారా?'

'అదెందుకు కొనుందిరా?' రమ విసురు. రాను అందామనుకొన్న వైదేహి ఏం? ఎందుకు రాను. నా కిట్లాంటివి చాలా సరదా?' అంది కోపాన్ని దిగమ్రింగుతు.

ఆ మాటతో నోరు బంద్ అయింది రమకు.

* * *

మరునాడు అందరూ ఆఫీసు వ్యానులో బయలుదేరి ఒక తోటలోకి వెళ్ళేరు. పచ్చని పూల చెట్లు, పళ్ళ చెట్లు, దానిప్రక్కగా చిన్నకోనేరు. ఎంతో అందంగా ఉంది ఆ ప్రదేశమంతా. వైదేహి కెంతో నచ్చిందా వాతావరణం....ఆఫీస్ స్టాఫ్‌తో కలిసి ఉండలేక కొంత దూరంగా వెళ్లి చిన్న బాతిమీద కూర్చొని చిన్నగా గొంతెత్తి పాడసాగింది. ఎప్పుడూ పాడక పోయినా ?డగా పాట వచ్చు వైదేహికి, పాట పూర్తి అవగానే 'హియర్ హియర్' అం... వచ్చిన వ్యక్తినిచూసి అదిరిపడింది.

'మీరు బాగా పాడతారే'

మీ కంటెనా మీరు రేడియోలోకూడ పాడ్తారట.

'అవుననుకోండి' చిన్నగా నవ్వుతు అన్నాడు.

'ఇంతకీ మీ పేరు ఏంటండి ?'

'ఆశ్చర్యమే మరి ఇన్నాళ్లుగా పని చేస్తున్నా ఆ పాటి తెలుసుకో లేకపోయారా? సరే నన్ను సూర్యం అంటారు.

'అహా...' అంది. ఆ పరిచయమే రాను రాను ప్రణయంగా మారింది. ఇరువురూ ఒకరిని విడిచి ఒకరు బ్రతకలేని స్థితికి వచ్చేరు.

* * *

ఇంతలో ఒక రోజు సూర్యానికి తండ్రి రఘునాథం అర్జంటుగా రమ్మని టెలిగ్రాం ఇచ్చేడు. అప్పటికి వైదేహి వారం రోజులు సెలవు తీసికొని తల్లి దగ్గరికి వెళ్ళింది. వైదేహితో చెప్పే అవకాశంలేదు, అని బాధపడి తప్పదు గనుక సూర్యం ఆ రాత్రి ఊరెళ్ళి పోయాడు.

* * *

వైదేహి ఇంటికెళ్ళి తల్లిని పలకరించింది.

'నా తల్లి. అలా చిక్కి పోయావేమే?'

'నీ పిచ్చిప్రేమ అట్లాంటిదమ్మా, నేను చూసు మున పటికంటె లావెక్కలా?'

'సరలే, ఇంక నీ పెళ్ళి చేస్తే నాభారం తీరుంది'

'అమ్మా! నేనో సంగతి చెపుతాను. అపార్థం చేసికోకేం:?'

'ఏంటమ్మా! నా దగ్గర నీకెందుకు జంకు ?'

'అబ్బే! మరేంలేదమ్మా. నేను...నేను మా ఆఫీసులో పని చేస్తున్న సూర్యంగారిని చేసుకుంటానమ్మా,' నెమ్మదిగా చెప్పింది.

'నీ సుఖంకంటే నాకింకా కావలిసిందేటమ్మా.? నీఇష్టమే నా ఇష్టం' అంది.

'అమ్మా! నిజంగా నీలాంటి తల్లి దొరకటం నా అదృష్టం.'

* * *

ఇంతలో ఎన్నో విధాల సూర్యాన్ని వశపరచుకుందామని ప్రయత్నించి విఫలులయిన రమ. ఉమలు కలిసి వైదేహికి సూర్యం వివాహం చేసుకో బోతున్నట్లు టెలిగ్రాం ఇచ్చారు. అదిచూసి మొదలు నరికిన చెట్టులాగా కూలి పోయింది. మళ్లీ అనుమానం నిజమయింది. మగాళ్ళ బుద్ధిని మరోసారి నిరూపించేడు సూర్య అమ్మతో ఎలా చెప్పను. నేను మోసపోయానమ్మా అని ఏ మొహంతో చెప్పను. కమిలిపోయింది వైదేహి తల్లి నిద్రపట్టనప్పుడు వేసుకునే నిద్రమాత్రలు గుప్పెడు వేసికుంది.

టెలిగ్రాం ఎక్కట్నుంచే అని అడిగినా చెప్పక ఏడుస్తూ వెళ్ళి పోయిన కూతురి ప్రవర్తన అనుమానించి

ఆమెనే గమనిస్తున్న క్రిష్ణవేణి వైదేహి నిద్ర మాత్రలు వేసికోవటం చూసి,

'వైదేహీ! ఏం పనమ్మా ఇది? ఈ తల్లికి అన్యాయం చేస్తావా?'

'అమ్మా! లేదమ్మా! నేను ఘోరంగా మోసగించ పడ్డాను. నేనెవరికోసం బ్రతకాలి? ఎందుకు బ్రతకాలి?' భోరున ఏడుస్తున్న కూతుర్ని ఓదార్చి పట్నంలోని హాస్పటల్లో బలవంతంగా చేర్పించింది.

అక్కడే బెంచి మీద ఏడుస్తూ కూర్చున్న క్రిష్టవేణిని పరీక్షగా చూస్తున్న రఘునాథం 'క్రిష్ణా' అని గట్టిగా అరచేడు. ఆ పిలుపుకి తృళ్ళి పడిన క్రిష్ణవేణీ రామ నాథాన్ని చూసింది.

'అన్నయ్యా!' నువ్వేనా?' భోరుమంది.

'క్రిష్ణా! ఏమిటమ్మా ఇది నీకీ గతేమిటి? హాస్పిటల్‌కి ఎందు కొచ్చావ్?'

"ఏం చెప్పనన్నయ్యా! నేను వారిని వివాహం చేసి కున్నందుకు ఆగ్రహంతో ఇంట్లోంచి పంపేసారు? వెళ్ళిన సంవత్సరానికి ఆయన నన్నన్యాయంచేసి పోయారు. అని కథా అంత చెప్పింది.

ఏదీ నీ కుతురేదీ? నా కలలు నిజమౌబోతున్నాయే మో? నడు అంటూ గదిలోకి వెళ్ళేడు.

మగతగా పడుకుంది వైదేహి. నీరసంగా ఉన్నా అకర్షణీయంగా ఉన్న ఆమె ముఖం చూసిన రామ నాథం కళ్లు సంతృప్తిగా మెరిసాయి.

"అవును గాని అన్నయ్యా! నా సంగతితోనే సరి పోయింది. నువ్వెందు కిక్కడికి వచ్చావ్?"

"ఏం చెప్పనమ్మా! నాకున్న ఒక్క కొడుకు సూర్యం వాడికి ఈ ఏడు పెళ్ళిచేద్దామన్న ఉద్దేశ్యంతో రమ్మని టెలిగ్రాం ఇచ్చేను. వాడొచ్చి నేను మా ఆఫీసులో అమ్మాయిని ప్రేమించేను. ఆ అమ్మాయినే చేసికుంటా నన్నాడు. సరే ఆ అమ్మాయిని మాకు చూపు నచ్చితే చేసుకుందా మన్నాను, ఇంతలో ఏం ఖర్మ పొలం గట్టుకి షికారెళ్ళిన వాడికి ఏదో పాము కుట్టిందట. వెంటనే అక్కడికక్కడే మంత్రగాడిని పిలిపించి విషము తీయించి ఎందు కయినా మంచిదని హాస్పట లోకి తీసికువచ్చాను. ప్రస్తుతం బాగానే ఉన్నాడు, 'అలాగా! పెద్ద గండం గడిచిందన్న మాట సద బాబుని చూద్దాం"

ఇద్దరూ కలిసి సూర్యం గదికి వెళ్ళేరు.

"ఈమె యెవరునాన్నా? సూర్యం ప్రశ్న.

"ఈమెనా చెల్లెలు అంటే నీకు అత్తయ్యన్నమాట ఈమె కూతురు వైదేహి. ప్రస్తుతం హాస్పటల్లో ఉంది."

"వైదేహి అన్నమాట తరువాత ఇంకేం వినిపించ లేదు.

'ఎక్కడ నాన్నా? పద వెళదాం?' సూర్యంకి అంత గాభర ఎందుకో అర్థం కాలేదు వారిరువురికీ

వైదేహి బెడ్ దగ్గరికి వెళ్ళిన సూర్యం ఆతృతగా వైదేహిని చూస్తూ, 'వైదేహి' అని పిలిచాడు నెమ్మదిగా,

నెమ్మదిగా కళ్లు విప్పిన వైదేహి సూర్యాన్ని చూసి' 'మీరేనా? నిజంగా మీరేనా, మీ పెళ్ళికి టెలిగ్రాం వచ్చిందే అది అబద్ధమేనా? చెప్పండి అంది వెక్కుతూ.

'నిన్ను తప్ప ఇతరుల నెలా చేసికుంటాననుకున్నావ్?,

'నిజం? నేను చాలా అదృష్ట వంతురాల్ని అంది' సంతృప్తిగా నిట్టూరుస్తూ.

'నాది కాదమ్మా అదృష్టం మనందరిదీను భగవంతుడి దయవలన అందరు కలిసేం. ఏనాడో ఇంట్లోంచి వెళ్ళిన నా చెల్లెలు ఈ నాడు కలిసింది ఇంతకీ నీవు మీ బావనే వలచువన్నమాట ఇంకేం బాగుంది,' రామ నాథంగారు చమత్కరించేరు.

వైదేహి సిగ్గుతో తల దించుకుంది. ఆ తరవాత కొన్నాళ్ళకి వారిరువురి పెళ్ళి శుభలేఖ అందుకున్న రమ ఉమల వేళాము చందాలు చెప్పనవసరం లేదు కదా?


# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

[స్థాపితము 1938]

విడి ప్రతి [illegible]

సంవత్సర చందా ... రూ 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్‌స్టాల్స్‌లోనూ దొరకును.